www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 105 | మంగళవారం | 11, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## దట్టమైన పొగమంచు.. వాహనదారులు అవస్థలు



**మోత్కూరు, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం నాడు దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఈ పొగమంచుతో ప్రధాన రోడ్డుపై ప్రయాణిస్తున్న ఒక వాహనం దగ్గరికి మరో వాహనం వచ్చే దాకా మనిషి మంచుతో కనిపించడం లేదని వాహనదారులు అంటున్నారు. సోమవారం ఉదయం సూర్యుడు ఉదయించక ముందే ఈ పొగమంచు దట్టంగా పెరుక పోవడంతో వాహన దారులు జాగ్రత్తగా వెల్లాలని అధికారులు సూచిస్తున్నారు.



## నమస్తే అయ్యగారూ..

### - రంగరాజన్‌కు రేవంత్ రెడ్డి ఫోన్

**హైదరాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగ రాజన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేసి పరామర్శించారు. ఆయనపై జరిగిన దాడి ఘటనపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. దాడి చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

రంగరాజన్ నమస్తే సర్, నమస్తే అనగానే... ముఖ్యమంత్రి "నమస్తే అయ్యగారూ" అని పలకరించారు. ఇలాంటి ఘటన జరిగినప్పుడు చెప్పాల్సింది కదా అని ముఖ్యమంత్రి అడిగారు. అందుకు రంగరాజన్ స్పందిస్తూ.. మీరున్నారు కదా? పోలీసులు కూడా బాగా పనిచేస్తూనే ఉన్నారు అని బదులిచ్చారు. " మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు .దాడి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి.. ఎమ్మెల్యేకు కూడా సూచన చేశా. ఒకసారి వీలు చూసుకొని చిలుకూరు బాలాజీ ఆలయానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా సహకారం అవసరమైతే తమకు చెప్పాల"ని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుకను అందించేలా చర్యలు

- ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్న సీఎం
- ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యత హైడ్రాకు
- ఇసుక అక్రమ రవాణాపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ నిఘా
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** సామాన్య వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలి. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. బ్లాక్ మార్కెట్ ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశిం చారు. అధికారులు ఇసుక రీచ్‌ల వద్ద వెంటనే తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియ మించాలన్న ముఖ్యమంత్రి..జిల్లాలవారీగా కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు.

హైదరాబాద్ పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే బాధ్యత హైడ్రాకు అప్పగించిన సీఎం..ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.. ప్రతీ ఇసుక రీచ్‌ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఎంట్రీ, ఎగ్జిట్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రవాణాకు సంబంధించి రిజిస్టర్డ్ లారీలను ఎంప్యానెల్ చేసేలా చర్యలు చేపట్టాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోగా వినియోగదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి.

ఏరియాల వారీగా సమీప ఇసుక రీచ్‌ల నుంచి వినియోగదారుడికి ఇసుక చేరేలా సిస్టం ఉండాలన్న సీఎం.



వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలి.సమస్య వచ్చిన వెంటనే పరిష్కారం జరిగేలా చూడాలి. నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాకింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలన్న సీఎంఆన్ లైన్ బుకింగ్ విధానంలో పలు మార్పులను సూచించిన సీఎం.

ఆఫీస్ టైమింగ్స్‌లో బుకింగ్ చేసుకునేలా బుకింగ్ వేళల్లో మార్పు చేయాలన్న సీఎం అక్రమ రవాణాకు సహకరించే అధికారులపై వేటుతప్పదన్న ముఖ్యమంత్రి ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేసిన సీఎం అవసరమైతే తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానన్న సీఎం పారదర్శకంగా అక్రమాలకు తావులేకుండా పర్మినెంట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలన్న సీఎం.




## సరస్ కార్యక్రమం ముగింపు

**నల్గొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** గత వారం రోజులుగా టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సరస్ కార్యక్రమంను ఈనెల ఒకటి నుండి 9 వరకు కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సరస్ కార్యక్రమంలోపలు స్టాల్స్ లలో అమ్మకాలు,ప్రదర్శన లు చేపట్టామని డిఆర్‌డిఓ పి డి శేఖర్ రెడ్డి తెలిపారు. ఇందులో ముఖ్యంగా చేనేత,పచ్చడ్లు,వన్ గ్రామ అర్నమెంట్స్,మట్టి పాత్రలు లాంటి వి మంచి అమ్మకాలు జరిగావని స్టాల్స్ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలు సభ్యులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు చాలా అభివృద్ధి చెందుతారని అడిషనల్ డిఆర్‌డిఓ చెప్పారు. అదేవిధంగా స్టాల్స్ నిర్వహించిన స్వయం సహాయక మహిళా సంఘాలకు,ఆఫీస్ సిబ్బందికి డి ఆర్ డి ఓ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యమంలో నాబార్డ్ డీడీఎం,డీఎఫ్ ఓ,ఏడి మార్కెటింగ్, డిపియం, ఏపీఎం,అడ్మిన్ అసిస్టెంట్స్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ-ఖమ్మం-వరంగల్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో నన్ను ఆశీర్వదించండి

### - టి.వెంకట రాజయ్య

**నలగొం 10 (వార్తా వేదిక సూర్య):** నలగొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించాలని టి.వెంకట రాజయ్య కోరారు. సోమవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ...అర్థవంతమైన మార్పును




తీసుకురావడానికి, ప్రభుత్వాన్ని నిర్మాణాత్మకంగా సవాలు చేయడం ద్వారా అందరి ఆందోళనలను పరిష్కరించడంలో చురుకైన వైఖరిని తీసుకుంటాన న్నారు. నేను వేగవంతమైన సమస్యల పరిష్కారాలను వెతకడానికి, అధికార జాప్యాలను నివారించడానికి,మీడియా,ఇతర మార్గాల ద్వారా సమర్థవంతమైన కమ్యూనికేషన్‌ను ఉపయోగించుకొని సమస్యల సాధనకు కృషి చేస్తానని విజ్ఞప్తి చేశారు. సాకులతో సమయాన్ని వృధా చేయకుండా,ప్రభుత్వ అధికారులతో, రాజకీయ నాయకులతో స్వార్థ ప్రయోజనాల జోలికి పోకుండా,సభ్యులందరి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, ప్రభుత్వపరంగా లభించే జివోలపై,వారికి నిజమైన మద్దతు లభించేలా చూసుకోవడానికి నేను అవిశ్రాంతంగా కృషి చేస్తాననిఅన్నారు. ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులందరు మొదటి ప్రాధాన్యత ఓపిక ఆశీర్వదించాలని సందర్భంగా ఆయన కోరారు.



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి గా (1 )సెట్ నామినేషన్ దాఖలు చేసిన దామెర బాబురావు.ఇదివరకే ఈయన 1 సెట్ నామినేషన్ వేశారు. దీంతో ఆయన మొత్తం 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా (1 )సెట్ నామినేషన్ దాఖలు చేసిన కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థి గా (1 )సెట్ నామినేషన్ దాఖలు చేసిన తాటికొండ వెంకట రాజయ్య



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పూల రవీందర్



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పింగిలి శ్రీపాల్ రెడ్డి



వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా సోమవారం స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తాటికొండ పురుషోత్తం రెడ్డి

## ఘనంగా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవ వేడులు



**చౌటుప్పల్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెం గ్రామంలోని శ్రీకృష్ణ గీతా మందిరంలో సోమవారం శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం యాదగిరి, పొట్టబత్తిని పురుషోత్తం, మాజీ సర్పంచులు మాచర్ల కృష్ణ, గుర్రం కొండల్, గ్రామ పెద్దలు వనం కృష్ణ, మాచర్ల సుదర్శన్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ వెల్లెంల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ డిస్ట్రిబ్యూటర్స్ 5 గ్రామాల చెరువులకు నీళ్లు విడుదల

**నల్గొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** బ్రాహ్మణ వెల్లేముల లెఫ్ట్ బ్యాంకు కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నుండి వారం రోజుల్లో అమరవాణి,అప్పాజీపేట దోమల పల్లి,కాకుల కొండారం, నర్సింగ్ బట్ల చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె బ్రాహ్మణ వెల్లెముల రిజర్వాయర్ ను పరిశీలించారు. అంతేకాక ఉదయ సముద్రం ఎడమ కాలువ పనులను సైతం పరిశీలించారు. ఇది వరకే చౌడంపల్లి చెరువును నీటితో నిపినందున చౌడంపల్లి చెరువును పరిశీలించడంతోపాటు, ఉదయసముద్రం పంపు హౌస్ నుండి బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ లోకి నీటిని ఎత్తిపోసే ప్రక్రియను సైతం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ఎడమకాలువ డిస్ట్రిబ్యూటరీ నుండి వారం రోజుల్లో అమరవాణి అప్పాజీపేట,దోమలపల్లి చెరువులను నింపాలని అలాగే నీటిని కొనసాగిస్తూ కంచెన పల్లి చెరువు వరకు నీరు ఇవ్వాలని, నర్సింగ్ బట్ల చెరువులను సైతం నింపాలని చెప్పారు. అనంతరం అన్నపర్తి, బుద్ధారం చర్లపల్లి భీమా సముద్రాన్ని లింక్ చైన్ ఉన్న చెరువులను నింపేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,నీటిపారుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి,డిఈ విఠలేశ్వర్, ఏఈ నవీన్,నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రజల సౌకర్యార్థమే గ్రీవెన్స్ డే

### గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు,సైబర్ నేస్తం కార్యక్రమంను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ బ్యూరో, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమ ర్పించాలని ఆదేశించారు. ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళు చేతిలో మోసపాయిన 9 మంది బాధితులు పిర్యాదు చేయడం జరిగింది. వీరిలో ఒక బాధితుడు అధిక వడ్డీ ఆశకు ఇన్వెస్ట్మెంట్ ఆప్లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టగా,ఇతనికి కొంత డబ్బు ఇచ్చి ఆశ చూపించారు. తద్వారా ఇంకా కొంత ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టగా వాటిని తిరిగి ఇవ్వకుండా మోసపోయానని పిర్యాదు, మరొక పిర్యాది అమెజన్ పే ద్వారా అతనికి తెలియకుండా క్రెడిట్ కార్డులో ద్వారా ఐ ఫోన్ కొన్నట్లు డబ్బులు పోయాయిను అంటూ ఒక పిర్యాదు,బజాజ్ ఫైనాన్స్ అంటూ ఫోన్ కాల్ చేసి 2 లక్షలు లోన్ ఆఫర్ ఉందంటూ ముందుగా కొంత డబ్బులు చెల్లించాలని చెప్పగా బాధితుడు డబ్బులు పంపగా ఏలాంటి లోన్ ఇవ్వకుండా మోసపోయానని ఇంకో బాధితులు, ఇన్స్టాగ్రామ్ పేస్ అకౌంట్ క్రియేట్ చేసి చేడుగా ప్రచారం చేస్తున్నారని ఒక పిర్యాదు,చైన్ సిస్టమ్ ద్వారా ముందుగా కొంత అమౌంట్ కట్టించుకుని మిగతా వారిని జాయిన్ చేయించాలని,వాళ్ళు జాయిన్ అయ్యాక ఎవ్వరికీ ఏలాంటి అమౌంట్ ఇవ్వకుండా మోసం చేశారని వివిధ రకాలుగా బాధితులు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అధిక వడ్డీ ఆశ,సులువుగా లోన్లు ఇప్పిస్తామంటూ, చైన్ సిస్టం ద్వారా అధికంగా డబ్బు సంపాదించ వచ్చు అంటూ సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని పేర్కొన్నారు. ఎవరైనా బాధితులు సైబర్ మాసాలకు గురి అయితే వెంటనే 1930 గాని, https://www.cybercrime.gov.in గాని సమాచారం అందించాలని కోరారు.

ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకునేందుకు ఫోన్ నంబరు 8712658079 కాల్ చేయాలని తెలిపారు.

## 18 మంది అభ్యర్థులు

## 27 సెట్ల నామినేషన్లు

### - కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నలగొండ బ్యూరో,ఫిబ్రవరి10,(వార్త వేదిక సూర్య):** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన సోమవారం18 మంది అభ్యర్థులు 27సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి,నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో భారతీయ జనతా పార్టీ తరఫున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరఫున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరఫున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్,పింగిలి శ్రీపాల్, ఎస్.సుందర్రాజు,పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా,కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి,తాటికొండ వెంకట రాజయ్య,పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి,జెట్టి శంకర్,బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి,తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. సోమవారం మొత్తం18మంది అభ్యర్థులు27 నామినేషన్లు దాఖలు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## టి యు టి ఎఫ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి జంగిటి కైలాసంను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**- రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)**



**సికింద్రాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి యు టి ఎఫ్) సభ్యులకు, పండిట్స్, పిఈటి, మరియు పిడి ఉపాధ్యలకు, కెజిబీవి మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు, ప్రైవేట్, ఎయిడెడ్ టీచర్స్, జూనియర్, డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ మరియు యూనివర్సిటీ అధ్యాపకులకు వినమ్రంగా నమస్కరిస్తూ తెలియజేసేది ఏమనగా రానున్న వరంగల్ – నల్గొండ – ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయుచున్న టి యు టి ఎఫ్ అధికారిక అభ్యర్థి రాష్ట్ర పూర్వ అధ్యక్షులు జంగిటి కైలాసం గారికి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరుచున్నాను.

## బోడుప్పల్ శ్రీ బ్రిలియంట్ స్కూల్ సైకో ప్రిన్సిపల్ రవీందర్ రావును వెంటనే అరెస్ట్ చేయాలి

**- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్**

**సికింద్రాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్లో శ్రీ బ్రిలియంట్ స్కూల్లో సైకో ప్రిన్సిపల్ రవీందర్ రావు విద్యార్థులపై లైంగిక వేధింపులకు గురి చేస్తూ శునకానందం పొందుతున్నాడని వెంటనే అతనిపై కేస్ నమోదు చేసి కఠినంగా



శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓయూ లోని ఆర్ట్స్ కళాశాల వద్ద జాజుల మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పుతూ విద్యార్థులను సొంత పిల్లల చూసుకుంటూ వారి యొక్క భవిష్యత్ ను తీర్చిదిద్ది గొప్ప ప్రయోజకులను చేయాల్సింది పోయి ఇలా ఒక రాక్షసుడి వలె ప్రవర్తించడం సమాజం తలదంచుకునేలా ఉందన్నారు. స్కూల్ గుర్తింపు రద్దు చేసి ప్రిన్సిపల్ ను ఖటినంగా శిక్షించాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

## కేతావత్ హరియా నాయక్‌ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్ము మండల పరిధిలోని బచ్చపురం గ్రామానికి చెందిన కేతావత్ హరియ నాయక్ గారు పాము కాటుకు గురై హైదరాబాద్‌లోని BNరెడ్డి Well Ness ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సోమవారం హైద్రాబాద్‌లోని BN రెడ్డి Well Ness ఆసుపత్రికి



చేరుకోని కేతావత్ హారియ నాయక్‌ని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.. వారితో పాటు మాజీ ఎంపీటీసీ సోమని నాయక్, వంశి అయ్యగారు, కేతావత్ కిషన్ పాల్గొన్నారు.

## పాల్థి రవి, శ్రీకాంత్‌లను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండల పరిధిలోని మదాపురం గ్రామానికి చెందిన పాల్థి రవి,శ్రీకాంత్ లకు ఇటివల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలై హైదరాబాద్ లోని హస్తినాపురం నవీన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని





సోమవారం హైద్రాబాద్ లోని హస్తినాపురం నవీన ఆసుపత్రికి చేరుకోని పాల్థి రవి,శ్రీకాంత్ లను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి జయంత్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ శాసన దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.



సోమవారం కొండమల్లే పల్లిలో జ్ఞానేశ్వర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జ్ఞానేశ్వర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యు లకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కేసాని లింగా రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు రమావత్ తులిసిరామ్,మాజీ వార్డు సభ్యులు సత్యం, జోహార్ లాల్, వెంకటయ్య, వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో పెరుగుతున్న నేత్రదాన అవగాహన

**- 70వ నేత్రదానం**

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణం, రవీంద్ర నగర్ ప్రాంతానికి చెందిన, కందుకూరి శంకరయ్య , సోమవారం ఉదయం 7.30 గంటలకు స్వర్గస్తులైనారు.విషయం తెలిసిన వెంటనే మీ కుటుంబ సభ్యులైన కోడలు కందుకూరు సువర్ణ , మనవడు కందుకూరి కిరణ్, ఝాన్సి లను సంప్రదించగా వీరి మరణానంతరం నేత్రదానానికి అంగీకరించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఐ డొనేషన్ సెంటర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, చిరునోముల, టెక్నీషియన్ జానీ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నేత్రదానం సేకరించారు.



ఈ కార్యక్రమంలో వీరి కుటుంబ సభ్యులు :కుమార్తెలు అల్లుళ్లు:వేలుపల్లి నాగమణి శంకరయ్య, పోలా సుధామణి రాధాకృష్ణ, ఇమ్మడి పద్మ, రమేష్, గగ్రే ఝాన్సీ, వెంకన్న, గజ్జెల సంధ్య వెంకన్న బంధువులు: కందుకూరి విజయ్ అర్చన, మనవరాలు పాలవరపు కళ్యాణి శ్రీనివాస్ ,గుత్తా సుఖేందర్ రెడ్డి యం.పి, కౌన్సిలర్ యమా దయాకర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.ఐ డొనేషన్ సెంటర్ ఛైర్మన్ అడ్వకేట్ కె.వి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరినాథ్, మేనేజర్ డాక్టర్ పుల్లారావు, సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ దామోర యాదయ్య లు ఇద్దరి కార్నియా అంధులకు కంటిచూపులు ప్రసాదించిన నేత్రదాత కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కరువు ప్రాంతానికి సాగునీరు తేవడమే లక్ష్యంగా పనిచేయాలి

**- ప్రొఫెసర్ కట్టా భగవంతరెడ్డి**

**చౌటుప్పల్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** కరువుతో విలవిలలాడుతున్న చౌటుప్పల్ పరిసర ప్రాంతానికి సాగునీరు తేవడమే లక్ష్యంగా రైతులంతా కలిసి పనిచేయాలని తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మండలంలోని ఎల్లగిరి గ్రామ స్టేజి వద్ద ఉన్న రిక్కల నిర్మల నర్సిరెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన వివిధ గ్రామాలకు చెందిన రైతుల సమావేశం నిర్వహించారు.



మీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ కట్టా భగవంత రెడ్డి మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలు వ్యవసాయం పైన ఆధారపడే సబ్బండ వర్గాల ప్రజలు ఈ ప్రాంతములోని చెరువులు, కుంటల్లో నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంతమంతయూ ఎడారిగా మారిపోవుచున్నదని. ఇదేవిధంగా ఉంటే మునుముందు త్రాగడానికి కూడ నీరు దొరకక మనుషులకే కాకుండా పశు, పక్షులకు ప్రమాదం ఏర్పడే అవకాశం కలదన్నారు. ఉన్న కాస్త సాగు చేసిన వరి పంట ఎండలకు బోర్లు ఎండిపోయి పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుతంగా ప్రభుత్వాన్ని ఒప్పించి సాగు నీళ్ళు సాధించాలని సమావేశంలో రైతులంతా ఏక తాటి పైకి వచ్చారు. ఈ సమావేశంలో ఎల్లగిరి గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, ఎల్లంబావి గ్రామ మాజీ సర్పంచ్ గుర్రం కొండయ్య, అల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి, దేవలమ్మ నాగారం గ్రామ మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, పీపల్ పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ చీరిక రాణిరంగారెడ్డి, కైతాపురం గ్రామ సర్పంచ్ యాదయ్య తదితర గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, రైతు నాయకులు, ఎల్లగిరి, ఖైతాపురం, ఎల్లంబావి, కొయ్యలగూడెం, తూఫ్రాన్ పేట, అంతమ్మగూడెం తదితర గ్రామాలకు చెందిన వ్యవసాయంపై ఆధారపడిన వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**చౌటుప్పల్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** విద్యాబోధనలో ఉన్న సమస్యలను విద్యార్థులు స్వయంగా తెలుసుకోవడం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లుగా చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.భార్గవి తెలిపారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయుల పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని భవిష్యత్తు లో ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



ముఖ్యమంత్రిగా యు నందు, ఎమ్మెల్యేగా బి శివకృష్ణ, జిల్లా కలెక్టర్ గా యు ప్రసన్న, జిల్లా విద్యాధికారిగా యు. ప్రసన్న, మండల విద్యాధికారిగా ఎం పూజ, ప్రధానోపాధ్యాయులుగా ఎస్ మేఘన తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. స్వపరిపాలన దినోత్సవంలో తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వర్తించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి : ఎన్నికల ఇన్చార్జి బాలకృష్ణ

**చౌటుప్పల్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణబద్ధులై పని చేయాలని చౌటుప్పల్ మండలం లోని వివిధ గ్రామాల ఎన్నికల ఇన్చార్జీలు తిరుపతి రవీందర్, దేప రాజు, ఎండి హన్ను, బత్తుల విప్లవ్ కుమార్, బొడిగె బాలకృష్ణ, సందగళ్ళ సతీష్ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం సోమవారం కుంటగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎన్నికల ఇన్చార్జి బొడిగె బాలకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేవిధంగా పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని, రాబోయే ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి పదవులను కైవసం చేసుకునే విధంగా కాంగ్రెస్ శ్రేణులకు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్



వెలగ రాజశేఖర్ రెడ్డి, మరో ఇన్చార్జి కేతరాజు అచ్చయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, కార్యదర్శి వెంకటేష్, నాయకులు చింతల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రతిభ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ ధనలక్ష్మి**

**చౌటుప్పల్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వివిధ కంపెనీలచే ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మెగా జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ టెన్త్, ఇంటర్, డిప్లమా, ఐటిఐ, డిగ్రీ అర్హతలు కలిగిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలని, ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు సంబంధిత స్టడీ సర్టిఫికెట్లను వెంట తీసుకొని రావాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు బి పూజ, డి పూజ బి శ్వేత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## టీబీ నియంత్రణకు అందరూ చొరవచూపాలి

**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** అవగాహన కార్యక్రమాలను నిర్వహించి టీబీ నియంత్రణను చేపట్టవచ్చని టీబీ సూపర్వైజర్ రహీం అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీజీ టీకా వ్యాప్తిపై ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుందన్నారు. చిన్న పిల్లలకు ఇచ్చే బీసీజీ టీకాను ఇప్పుడు పెద్దలకు కూడా ఇవ్వడం ద్వారా క్షయ వ్యాధి (టీబీ) నుండి రక్షణ కల్పించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో 60 ఏళ్లు పైబడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, పొగ త్రాగేవారు, టీబీ కుటుంబ సభ్యులైన వారు అర్హులుగా పరిగణించబడుతున్నారన్నారు. రిస్క్ గ్రూప్ వ్యక్తులను గుర్తించి, వారిలో బీసీజీ టీకా వేసే చర్యలు చేపట్టారన్నారు. టీబీ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి – బీసీజీ టీకా రక్షణ కల్పిస్తుంది" అనే సందేశంతో ఆరోగ్య శాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ, కే ఎస్ కే పబ్లిక్ హెల్త్ స్టాఫ్ భాగ్యలక్ష్మి, శిల్ప, జ్యోతి, లక్ష్మి, ఆషా వర్కర్లు చెన్నమ్మ, సారథి, అంబికా పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ్మాను కలిసిన రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు

**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించడంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చూపిన చొరవ మరువలేనిదని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయడంలో కృషి



చేసినందుకు గాను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జల్లపల్లి నరేందర్,ఎన్ ధనుంజయ, అధ్యక్షుడు మైలార్దేవపల్లి డివిజన్, కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి విగ్నేష్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు దుడ్డ ప్రణయ్,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దుడ్డ ఆకాష్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శివరామకృష్ణ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

**గండిపేట్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** కిస్మత్పూర్‌లోని శివ రామకృష్ణ దేవాలయంలో ప్రతిష్టించనున్న విగ్రహాల ఊరేగింపు సోమవారం గ్రామ పొలిమేర కిస్మత్పూర్ బ్రిడ్జ్ వద్ద నుండి



ప్రారంభమైంది. ఈ విగ్రహాలకు రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, గ్రామ పెద్ద పెద్ద కృష్ణతో పాటు గ్రామస్తులంతా కలిసి స్వాగతం పలికారు. గ్రామంలోని పురవీధుల గుండా దేవాలయం వద్దకు తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామ భజన చేస్తూ ముందుకు సాగారు.

## ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా: గద్దగూటి స్వామి ముదిరాజ్

**ఎల్‌బి నగర్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా గద్దగూటి స్వామి ముదిరాజ్ నియమితుల య్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కుకుడాల ప్రశాంత్ రెడ్డి



చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పల్లె అజయ్ కుమార్, కొత్తపేట డివిజన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్, కొత్తపెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇటికల నగేష్ తదితరులు పాల్గొన్నారు.





# ముందస్తుగా ఎన్నికల ప్రచారం ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రూర్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈరోజు తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామస్థులు మరియు కార్యకర్తలతో ముఖా ముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యలు, అవసరాలపై చర్చించారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను సత్వర పరిష్కారం చేయడానికి అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లా డుతూ.. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వానికి పట్టం కట్టాలని, గ్రామ ప్రజలు మీ కోసం పని చేసే నాయకుడిని ఎన్నుకోవాలని వారు సూచించారు.

నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు..

గ్రామాలను పట్టించుకోని ప్రతిపక్ష పార్టీ నాయకులు మరికొద్ది రోజుల్లో మీ ముందుకు వస్తారని గుర్తు చేశారు, కష్టపడ్డవారికి గుర్తుంచుకొని స్థానిక ఎన్నికల్లో గెలిపించుకోవలని కోరారు, మీ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేస్తా, మీరు కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి.. ఈ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా ముఖాముఖీ నిర్వహించి, వారి సమస్యలను తెలుసు కోవడం, పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రజాప్రతి నిధిగా వారి బాధ్యతను, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను ప్రజలకు తెలియపరుచారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..





# మణికొండ మున్సిపాలిటీ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునేందుకు కృషి చేశాం

**- మాజీ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్**

**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డులో గల అశోక లివియానో గేటెడ్ కమ్యూనిటీకి మంచినీటి సరఫరా కోసం గతంలో మాట ఇచ్చామని, ఇప్పుడు నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందని మాజీ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో వారికి ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు సోమవారం మంచినీటిని సరఫరాను మాజీ కౌన్సిలర్ శ్వేతా కిరణ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులుగా తాము ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని విధాలా కృషి చేశామన్నారు. ఇకపై నీటి సమస్యకు పరిష్కారం దొరికిందని అన్నారు. అనంతరం గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ కౌన్సిలర్ శ్వేతా కిరణ్, జలమండలి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జలమండలి పాజిఎం మహేందర్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, అహ్మద్ షా ఖాన్, ముత్యాలు, అశోక లివియానో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


# పేదలకు అండగా ఉంటాం : కొండకల రామకృష్ణారెడ్డి

**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**
మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు తమ వంతుగా అండగా నిలుస్తామని ఆ ఫౌండషన్ సభ్యులు కొండకల రామకృష్ణారెడ్డి అన్నారు. ఇటీవల మణికొండ మున్సిపాలిటీలో బస్సులో ప్రయాణిస్తూ, స్పీడ్ బ్రేకర్ మూలంగా ప్రమాదంలో సుజాత(43) అనే నిరుపేద మహిళ తీవ్రంగా గాయపడి వెన్నుపాము ఎముక విరగడంతో బస్సులోనే పడి పోయింది. ఆమెను చికిత్స నిమిత్తం దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. తన రోజు వారి వేతనంతో ఆసుపత్రి ఖర్చులు భరించలేని పరిస్థితిలో ఉందని మణికొండ ప్రాథమిక బడి హెడ్ మాస్టర్ ద్వారా తెలుసుకున్న మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు కొంతమంది మానవతా



భావంతో ముందుకు వచ్చి తగినంత ఆర్థిక సాయం అందించారు. ఆ మహిళ ఆస్పత్రి ఖర్చులు, మందులకు గాను రూ.25 వేల ఆర్థిక సహాయం, గవర్నమెంట్ బడిలో చదువుతున్న మహిళ కుమార్తె సాత్వికకు అందజేశారు. ఈ మేరకు బాధితురాలు మాట్లాడుతూ.. తనకు ఆపదలో అండగా నిలచిన మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కూచికుల్ల నరేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, పి. సైదిరెడ్డి, కె. రామిరెడ్డి, గణేష్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, జి.రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అన్ని సమస్యలను పరిష్కరిస్తాం : తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మైలార్ దేవ్‌పల్లి డివిజన్ లో సమస్యలు పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశ్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కార్యాలయంలో డివిజన్ కు సంబంధించిన డార్క్ స్ట్రీట్ లైట్ ఇన్స్పెక్టర్, నిర్వాహణ సిబ్బంది, ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రధానంగా డివిజన్ పరిధిలో చాలా సమస్యలు ఉన్నాయని, నిర్వాహణ చాలా తగ్గిపోయిం దని, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చాలా ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ పనిచేయకపోవడంతో రాత్రి వేళలో అత్యవసరంగా బయటికి వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

గ్రహించిన ఆయన అదే విధంగా స్ట్రీట్ లైట్, నిర్వాహ సిబ్బందిని పెంచాలని డీఈ రామా రావును ఆదేశించారు. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని, కంప్లైంట్స్ ను తెలుసుకొని వాటి పరిష్కరించాలన్నారు. ప్రజలకు సమస్యలు తలెత్తితే సహించేది లేదని ఆయన అధికారులకు సూచనప్రాయంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ డీఈ రామా రావు, స్ట్రీట్ లైట్ ఇన్స్పెక్టర్ పోలోజు సురేందర్, ఈఈఎస్ ఎల్ మహేందర్ రెడ్డి, ఐఎఫ్ ఎస్ ఎల్ శ్రీకాంత్, ఐఎఫ్ ఎస్ ఎల్ ఇంజనీర్ నర్సింగ్, స్ట్రీట్ లైట్ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

**మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల**




**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**
ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు కొడంగల్ లో నిర్వహించిన రైతు దీక్షకు వెళ్తున్న క్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డిల పిలుపు మేరకు మణికొండ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నెక్నాంపూర్ స్కూల్ నుంచి బయలుదేరి అప్ప జంక్షన్ వద్ద కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా సీతారాం దూళిపాల మాట్లా డుతూ.. ప్రజలు కాంగ్రెస్ పాలనను నమ్మే పరిస్థితిలేదన్నారు. ప్రధానంగా రైతులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇలా అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ప్రజలు త్వరలోనే స్వస్తి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. కేటీఆర్ ను కలిసిన వారిలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీద మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రి నాయుడు, బుద్దోల్ బాబు, బాబు, సుమన్, భాను చందర్, దిలీప్, ఆరీఫ్ మొహమ్మద్, సుమనళిని, మొనిష్ తదితరులు పాల్గొన్నారు.






# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యం

**- సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్ట్ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సీతాఫాల్మండి డివిజన్ భవాని నగర్ రూ: 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయనా మీడియాతో మాట్లాడుతూ... ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా పనుల్లో నాణ్యతమైన విషయంలో రాజిపడకూడదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి రాజేష్, జిహెచ్ఎంసి జలమండలి రెవెన్యూ అధికారులు విద్యాసాగర్, స్వర్ణలత, కౌశిక్, కుశల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు కష్టపడి చదువుతే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారు

**- పేట మండల విద్యాధికారి వెంకటేశం**


**పెద్ద శంకరంపేట,జనవరి 10 (వార్తా వేదికసూర్య):** పెద్ద శంకరంపేట్. విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి వెంకటేశం అన్నారు.సోమవారం పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు లాంటిది ఇది అధికమిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్‌గా పూజ. డిప్యూటీ కలెక్టర్గా రాఘవి. డీఈవోగా రాధిక డిప్యూటీ డీఈవోగా ఆయేషా.ఎంఈఓ గా నాగలక్ష్మి. హెచ్ఎంగా కీర్తన ఉపాధ్యాయులుగా సరళ మానస అఖిల శ్రీవల్లి తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సిద్ధిరాములు రాధిక అశ్విని రాణి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

**పెద్ద శంకరంపేట,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** పెద్ద శంకరంపేట్. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రసూన. శేఖర్ గౌడ్. శ్రీనివాస్. పాండురంగం. కిషోర్ లు ఇటీవలే బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లారు. ఈ క్రమంలో వీరిని కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు విట్టల్ పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థు



లకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుష్మ. ఉపాధ్యాయులు స్రవంతి. ఆనంద్. సుధీర్. ప్రవీణ్. కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ప్రజావాణికి ఆరు ఫిర్యాదులు

**గండిపేట్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి ఆరు ఫిర్యాదులు అందాయని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలిపారు. మొత్తం ఆరు ఫిర్యాదులలో విద్యుత్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించినవి ఉన్నాయన్నారు. వీటిని సంబంధిత అధికారులకు వివరించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.



# జనంపల్లి గురుకులంను సందర్శించిన జిల్లా కలెక్టర్

## వార్త వేదిక సూర్యలో ప్రచురితమైన వార్తకు స్పందన

**రామన్నపేట,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి గురుకుల పాఠశాలను సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. ఆదివారం వార్త వేదిక సూర్య దినపత్రికలో జనంపల్లి గురుకులంలో రసాభాసగా పేరెంట్స్ మీటింగ్ అనే కథనానికి స్పందించిన కలెక్టర్ జనంపల్లి గురుకులంలో ఏం జరుగుతుందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజా కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.వారంరోజులలో పనితీరు మారకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రిన్సిపల్ మరియు స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థినిలతో దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థినిలతో తల్లిదండ్రులు ఆందోళన పడొద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులతో పనిచేపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాఠశాల విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాత్రూమ్ లో లైట్స్ లేక ఇబ్బంది పడుతున్నామని విద్యార్థినిలతో ఆవేదన వ్యక్తంచేశారు.స్పందించిన



జిల్లా కలెక్టర్ గారు వెంటనే బాత్రూమ్ లో లైట్ మరియు టాప్స్ ఏర్పాటు చేయాలని ఏఈ పంచాయతీ రాజ్ ని ఆదేశించారు.విద్యార్థినిలతో కోతులతో ఇబ్బందిగా ఉంది అని తెలియజేశారు

వెంటనే స్పందించి సోలార్ పెన్సింగ్‌ను ఏర్పాటు చేయాలని ఏఈ పంచాయతీ రాజ్ కి ఆదేశాలు జారీచేశారు. విద్యార్థినిలతో నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు .ఓవర్ హెడ్ ట్యాంక్ ఎక్కి శుభ్రతను స్వయంగా పరిశీలించి నీళ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని చెప్పారు.



వెంటనే శుభ్రం చేయించాలని ప్రిన్సిపాల్ కి ఆదేశించారు. వెంటనే శుభ్రం చేయాలని సానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీఓ కి ఆదేశాలు జారీ చేశారు.

వంట గదిని శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ వార్డెన్‌ని ఆదేశించారు. కాంట్రాటర్ నాణ్యమైన మరియు బ్రాండెడ్ సరుకులు ఇవ్వకపోతే వార్డెన్ వాటిని తిరస్కరించాలని ఆదేశించారు.ఆర్డీఓ పర్యవేక్షణలో మెడికల్ క్యాంపుని నిర్వహించాలని డీఎంఎహ్‌ఓకి ఆదేశాలు జారీ చేశారు.

# కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో రేకుల షెడ్ నిర్మాణం

**మోటకొండూరు,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** పెందలకడనే లేచి చదివితే చదువులో వెనుక బడిన వారు మొద్దులు కూడా బుద్ధుడు లా తయారు అవుతారని ప్రముఖ కవి,గాయకుడు చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాంరెడ్డి అన్నారు.ఆయన సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ల ఆధ్వర్యంలో 20వేల రూపాయల ఆర్థిక సహాయంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటశాల కోరకు నిర్మించిన రేకుల షెడ్ ను చంద్రకళ, వెంకట్ రాంరెడ్డి,ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థిని విద్యార్థులు మంచి పట్టుదలతో చదివి ర్యాంకులు సాదించాలని,మంచి ర్యాంకులు సాదించిన వారికి చేయూత, కంది పౌండేషన్ ల ఆధ్వర్యంలో తగిన పారితోషికం అందించనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కే రఘురాం రెడ్డి మాట్లాడుతూ కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన రేకుల షెడ్ విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందని, గత రెండు సంవత్సరాల నుంచి ఈ షెడ్డు నిర్మాణానికి చూస్తున్నామని ఎండకు వానకు కోతుల బెరదతోటి చాలా





ఇబ్బందులు పడ్డామని నిర్మాణానికి సహకరించిన కంది పౌండేషన్ ఇంతింతై వటుడింతై అన్నట్లు బాగా అభివృద్ధి చెంది మండలంలోనే కాకుండా జిల్లా,రాష్ట్ర స్థాయిలో చదివే పేద విద్యార్థులకు బాసటగా నిలువాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి





ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ ఏనుగు నాగిరెడ్డి శ్వేతా రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటం ఫలించింది

## - కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ యువజన నాయకులు నోముల విష్ణు

**రామన్నపేట, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీతో న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజక వర్గ యువజన నాయకులు నోముల విష్ణు పేర్కొన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో సోమవారం అయన విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు . ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను నిలబెట్టుకున్నారన్నారు. వర్గీకరణపై నలుగురు మంత్రులతో కమిటీ, హైకోర్టు జడ్జి షమీమ్ అక్తర్‌తో ఏకసభ్య కమిషన్ వేశారని, కమిషన్ నివేదిక ఇచ్చిన వెంటనే ఈనెల 4న ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి మాదిగలకు న్యాయం చేశారని చెప్పారు.



దేశంలోనే తెలంగాణలో మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, మంత్రి దామోదర రాజనర్సింహకు,జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు,మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలిపారు.

వర్గీకరణతో మాదిగ లకు, మాదిగ ఉపకులాలకు విద్య,ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరుగుతుందని అయన అన్నారు.

## ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి

# పాఠశాలలో అడ్మిషన్లు పెంపు

**నల్లగొండ టౌన్, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో గత విద్యా సంవత్సరం యుడైస్‌లో 44 మంది ఉన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ 44 మందిలో నుంచి ఐదో తరగతి పూర్తి చేసుకుని 8 మంది విద్యార్థులు ఉన్నత









పాఠశాలకు వెళ్ళగా 36 మంది మిగిలారు. ఉపాధ్యాయులకు జూన్ నెలలో బదిలీ కావడం వలన ఈ 36 విద్యార్థులలో నుండి పదిమంది విద్యార్థులు టీచర్లు ట్రాన్స్ఫర్ అయితున్నారనే కారణంతో ప్రైవేట్ పాఠశాల కు వెళ్లారు. పాఠశాలలో మిగిలిన విద్యార్థులు 26 మంది.ఇక్కడ ప్రస్తుతం పని చేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం తోపాటు మిగిలిన ఇద్దరు ఉపాధ్యాయులు యంజాల మంజులత,కొండ శ్రీనివాస్ జులై ఒకటో తేదీన దామెర భీమనపల్లి పాఠశాలకు వచ్చారు. వీరు పాఠశాలకు వచ్చినప్పుడు పాఠశాలలో కేవలం 20 నుండి 25 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేవారు.

ఒక వారం వరకు విద్యార్థుల హాజరు పై విధంగానే ఉంది. ఇది గమనించిన ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం తన తోటి సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి తల్లి దండ్రులతో తమ పిల్లల చదువులకు తాము గ్యారెంటీ ఇస్తామని, ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని, దాతల సహకారంతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తల్లిదండ్రులకు తెలియజెప్పి పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్యను రెట్టింపు కంటే ఎక్కువ చేసారు.జులై ఒకటవ తేదీ నాడు వచ్చి 31 అడ్మిషన్లు చేశారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 64 మంది ఉన్నారు.ఈ విద్యా సంవత్సరం యుడైస్ లో 60 మంది విద్యార్థులు ఉన్నారు. మిగతా నలుగురు ఆధార్ కార్డు లేని వారు. ఆధార్ కార్డు లేనందున వారి యుడైస్ లో ఎక్కలేదు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుంటే ఈ దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాత్రం అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ పాఠశాలలో సంఖ్యను పెంచడం,గుణాత్మక విద్యను అందిస్తున్నారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం గతంలో గట్టుప్పల్ మండలంలోని తేరట్పల్లి పాఠశాలలో పనిచేసి అక్కడ దాతల సహకారంతో పాఠశాలను అభివృద్ధి పరచడం తో పాటు విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడంలో కృషి చేశారు.వీరు ఎక్కడ పని చేసిన తన మార్క్ ను చూపిస్తారు.ప్రారంభంలో కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ కస్తూరి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్బుక్కులు,బ్యాగులు పంపిణీ చేయడం, అలాగే గ్రామ దాతల సహకారంతో టై,బెల్టు పంపిణీ చేయడం జరగడంతో ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కృషి చేసినందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులను అభినందిస్తున్నారు. ఈ పాఠశాలలో మొదట ముగ్గురు టీచర్లు ఉండగా సంఖ్య పెరగడంతో ఒకరు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్నారు.

### పాఠశాలలో విద్యార్థుల సంఖ్య బాగుంటేనే ఉపాధ్యాయులకు ఆనందదాయకం.



విద్యార్థులు ఉంటేనే ఉపాధ్యాయులు ఉంటారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడమే మా లక్ష్యం. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి డబ్బులు వృధా చేసుకోవద్దు. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్యను అందిస్తాము. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో సంఖ్యను మరింత పెంచుతాము.

**- ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం**

### ప్రభుత్వ పాఠశాలలోనే చదువు బాగుంది



తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపే స్తోమత ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందించడంతో మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తున్నాము. ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు బాగా చెబుతున్నారు.

**- జంపాల వెంకటమ్మ.(పేరెంట్)**

### గురుకుల ప్రవేశ పరీక్షకు శిక్షణ ఇస్తున్నారు



ఇక్కడ ఉపాధ్యాయులు నాలుగు, ఐదు తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఖాళీ సమయంలో గురుకుల ప్రవేశ పరీక్షలో శిక్షణను సైతం ఇస్తున్నారు. చక్కని టిఎల్ఎంతో విద్యాబోధన చేస్తున్నారు.

**- అంబాల చేతన్ గౌడ్ విద్యార్థి (4 వ తరగతి)**

# గుర్తుతెలియని వ్యక్తి మృతి, తెలిస్తే పోలీసులకు సమాచారమివ్వాలి

**చౌటుప్పల్,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని లింగోజిగూడెం గ్రామ బ్రిడ్జి సమీపంలో సర్వీస్ రోడ్డుపై సోమవారం సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ఎవ్వరో గుర్తు తెలియని సుమారు 35 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల మగవ్యక్తి నడుచుకుంటూ దివిస్ వైపు వెళుతూ మార్గమధ్యలో తొనుకునూరి వెంకటేష్ ఇంటి వద్దకు వచ్చేసరికి మూర్ఛ వచ్చి క్రిందపడి అక్కడికక్కడే మృతిచెందినట్లుగా చౌటుప్పల్ ఎస్సై కనకటి యాదగిరి తెలిపారు. మృతుని వద్ద ఎటువంటి ఐ.డికార్డ్స్, ఆధారాలు లేవని, అతని యొక్క సమాచారం తెలిసినచో చౌటుప్పల్ పోలీసుస్టేషన్‌లో తెలపాలని ఎస్ఐ యాదగిరి కోరారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.









## గడ్డం స్వామికి నివాళులర్పించిన

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం అతని ఇంటి వద్ద గడ్డం స్వామిచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం గడ్డం స్వామి యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ అనునిత్యం పార్టీ కోసం శ్రమించే వ్యక్తి అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య ,మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు ,ఎండి అమీర్, సింగిల్ విండో డైరెక్టర్ మంగళపల్లి కొండల్ రెడ్డి, నాయకులు బత్తుల వెంకన్న, జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, పులిపలుపుల వీరస్వామి, మారోజు అనంత చారి, బత్తిని మహేష్ ,జోగుల సత్యనారాయణ ,బద్దం గోపాల్ ,బత్తుల దశరథ ,బత్తిని నాగరాజు, ప్రదీప్ ,కిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ పున:నిర్మాణానికి విరాళాలు సేకరణ

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని జూలూరు గ్రామంలో బంగారు మైసమ్మతల్లి దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులు నాయకులు సోమవారం విరాళాలు సేకరించారు. దాతల నుండి రూ.20,100 చందాలు



చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాసుల అంజయ్య, నాయకులు దాసరి నరసింహ, ఒంట్టేదు వెంకటేష్,పాముకుంట్ల కిషన్, జల్లా వెంకటేష్, పెరుమాండ్ల దానయ్య,బొచ్చు లచ్చయ్య,ఎల్లయ్య, యాదయ్య, బాలయ్య, బలరాం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

**మోత్కూరు,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):** అన్ని ధానాలలో మహా గొప్పదనమని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. సోమవారం నాడు పుట్ట శ్రేయన్ విశ్వధానం జన్మదినం సందర్భంగా



రామలింగేశ్వర ఆలయంలో భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, కోమటి జనార్దన్, బుర్ర కృష్ణ బిక్షపతి, పుట్ట ఉషా,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి లక్ష బిల్వార్చన మహా పడిపూజ

**భూదాన్ పోచంపల్లి,జనవరి 10 (వార్తా వేదిక సూర్య):**

పురపాలక కేంద్రంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి లక్ష బిల్వార్చన మహా పడిపూజ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు లక్షబిల్వాలు , ద్వాదశ జ్యోతిర్లింగాలతో ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు మహా అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగభానుమతి విష్ణు , నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి , గుండు శ్రీరాములు, దేవాలయ గౌరవ సలహ దారులు పొ ట్ట బత్తిని యాదగిరి , దేవాలయ చైర్మన్ కుడికాల బిక్షపతి , ఉపాధ్యక్షులు చిక్క అశోక్ , ఆడెపు



భావన ఋషి , ప్రధాన కార్యదర్శి పొట్టబత్తిని ధనంజయ, కార్యదర్శులు భోగ అయ్యన్న, తంతరపల్లి యాదగిరి, కోశాధికారి భోగ శ్రీరాములు , ధర్మకర్తలు పొ ట్ట బత్తిని గిరి, కుడికాల మల్లేష్ , చెడు దూపు జానకిరాములు, కొంగరిఇ స్త్రారి , భోగ నరసింహ , జట్ల దుర్గయ్య , లంగారు సాయి, ముషం నవీన్ , కుక్క బాలయ్య, తిరుమలేష్ ,యంబ లక్ష్మి, నల్ల నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు .